31వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం, నవంబర్ 11 , 2026 పేజీలు : 8

కాటమయ్య కిట్లతో గీత కార్మికుల భద్రతకు భరోసా

- అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు సరికాదు విమర్శలకు అభివృద్ధితోనే సమాధానం
- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్



చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 10: తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య కిట్లతో గీత కార్మికుల భద్రతకు భరోసా కల్పిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో గీత కార్మికుల భద్రతకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వంలో భాగంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు మేధావులతో కలిసి పరిశోధనలు చేసి రూపొందించినవే కాటమయ్య రక్షణ కిట్లు అని అన్నారు. గీత కార్మికుల వృత్తి -మిగతా 2లో

గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లకు

పక్కా ప్రణాళిక రూపొందించాలి

- క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన శాశ్వత, తాత్కాలిక మౌలిక సదుపాయాలను గుర్తించాలి
- అన్ని శాఖలు మూడు రోజుల్లోగా నిర్ణీత నమూనాలో పనుల అంచనా ప్రతిపాదనలు సమర్పించాలి
- పార్కింగ్, షటిల్ బస్సులు, స్నాన ఘాట్లు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్ బి.సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10 : గోదావరి పుష్కరాలు --2027 ను దృష్టిలో ఉంచుకొని ధర్మపురి, ఇతర ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్ల కోసం పక్కా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్కరాల కోసం ఈ.వై. కన్సల్టెన్సీ, ఏజెన్సీ హైదరాబాద్ వారు రూపొందించిన ప్రాథమిక ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు,ఈ.వై. కన్సల్టెన్సీ, ఏజెన్సీ ప్రతినిధులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ పుష్కరాలకు ఇంకా ఆరు నెలల సమయం మాత్రమే ఉన్నందున ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టాల్సిన పనుల పై ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏజెన్సీ రూపొందించిన ప్రాథమిక ప్రణాళికను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి, పుష్కరాల సమయంలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించాలని, ఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీ ప్రతిపాదించిన అంశాలతో పాటు అదనంగా అవసరమైన సదుపాయాలు, పనులను కూడా ప్రతిపాదించాలని తెలిపారు. గోదావరి పుష్కరాలు జరిగే ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తిస్థాయి ప్రణాళిక, ఖచ్చితమైన అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. వివిధ శాఖలకు సంబంధించిన పనుల ఎస్టిమేషన్లను మూడు రోజుల్లోగా నిర్ణీత నమూనా ఫారంలో సమర్పించాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి పంపే ప్రతిపాదనలు, అంచనాలు కచ్చితంగా ఉండాలని, ఏదైనా అవసరమైన పనికి నిధుల ప్రతిపాదనలో లోపం జరిగితే పుష్కరాల నిర్వహణ మొత్తం ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ధర్మపురి గోదావరి తీరంలో స్నాన ఘాట్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానపు గదులు, దుస్తులు మార్చుకునే గదులు, మంచినీటి ట్యాపులు, పారిశుద్ధ్య -మిగతా 2లో

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో

యువతదే కీలక పాత్ర

- మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి
- అదనపు కలెక్టర్ డా. అశ్వినీ తనాజీ వాకడే



చురకలు ప్రతినిధి కరీంనగర్: 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా అదనపు కలెక్టర్ డా. అశ్వినీ తనాజీ వాకడే పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ వాటి నిర్మూలనకు విద్యార్థులం తా నడుం బిగించాలని సూచించారు. కరీంనగర్‌లోని ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన యూత్ పార్లమెంట్ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి విద్యార్థులు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు -మిగతా 2లో

విద్యార్థుల విద్యాభివృద్ధికి

సంపూర్ణ సహకారం అందిస్తా : ఎంపీ గడ్డం వంశీకృష్ణ

- సుల్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ





చురకలు పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కమాన్ పూర్ (సుల్తానాబాద్) నవంబర్ 10. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శిం చారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులతో ముచ్చటించిన ఎంపీ వారి చదు వులు, పాఠశాలలోని సౌకర్యాలు, ఎదు ర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు.పాఠశాలలో తాగునీటి సమస్యతో పాటు ఉపాధ్యాయుల కొరత ఉందని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంపీ దృష్టికి -మిగతా 2లో

వైభవంగా గోదావరి హారతి ప్రారంభం

-గోదావరికి దొప్పలలో దీపాల సమర్పణ





రామ కిష్టయ్య సంగన భట్ల

కార్తీకమాసం సందర్భంగా గోదా వరి హారతిలో బాగంగా ప్రారంభ దినమైన మంగళ వారం దేవస్థానం ఏ సీ, ఈ ఓ సంకటాల శ్రీనివాస్ దర్శకత్వంలో, వేద పండితులు అర్చకులు సిబ్బంది, ప్రధానంగా మహిళలు తోడు రాగా, శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం నుండి మేళతాళాలతో, మంగళ వాద్యాలతో, నేపథ్య సంగీతంతో, గోదావరి నదివరకు చేరుకున్నారు. నది వద్ద స్వాగతించిన అనంతరం దేవస్థాన ఆస్థాన వేద పండితులు బొజ్జు రమేశ్ శర్మ, పాలేపు ప్రవీణ్ శర్మ అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, నరసింహ మూర్తి, అరుణ్, సంపత్,సంతోష్, కుమార్, రాజ గోపాల్ శర్మ, నవీన్, వంశీ, అశ్విన్,కళ్యాణ్ తదితరులు పుణ్యాహ వాచనం, కలశ గణపతి విష్వక్సేన పూజ, గోదావరి మాత అర్చన, షోడశోపచార పూజలు, మంత్ర పుష్పం ఆదిగా విశేష పూజలు గావించిన అనంతరం గోదావరి నదికి హారతులు సమర్పించి, నదిలో దీపాలు వదిలి పెట్టారు. సమర్పించారు. కార్యక్రమంలో, దేవస్థానం సూపరింటెండెంట్ అలువాల శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. కార్తీక మాసం తొలి రోజు నిర్వహించే సాంప్రదాయ గోదావరి హారతి కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రైతులకు తక్కువ ధరలకే ఎరువులు, విత్తనాలు

-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10 : రైతులకు తక్కువ ధరలకే ఎరువులు, విత్తనాలు అందించడమే లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ సమీపంలోని ఏఆర్ గార్డెన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హాకా రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, వానాకాలం వరి కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కలెక్టర్ ను కోరామని,నేడు చల్గల్ లో పాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తామని తెలిపారు.మార్క్ ఫెడ్ ద్వారా అత్యధిక మొక్కజొన్న కొనుగోలుచేశామన్నారు. ఎల్ నినో ప్రభావంతో రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని,విద్యుత్, నీటిని పొదుపుగా వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,పీఏసిఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లకు...

మొదటి పేజీ తరువాయి...
సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో గుర్తించాలని సూచించారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా తాత్కాలిక పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి, అక్కడి నుంచి స్నాన ఘాట్లు, ఆలయానికి చేరుకునేందుకు షటిల్ బస్సుల నిర్వహణపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. వాహనాల రాకపోకలు, పార్కింగ్, బస్సుల రాకపోకలు, భక్తుల నడక మార్గాలు పరస్పరం ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీ రూపొందించిన లేఅవుట్ ప్రణాళిక ప్రకారం ధర్మపురిలో మొత్తం 1,331.84 హెక్టార్ల పరిధిలో పుష్కరాల ఏర్పాట్లను ప్రతిపాదించారు. ఇందులో 9 కార్యాచరణ జోన్లు, 20 సెక్టార్లుగా విభజించి వివిధ శాఖలకు బాధ్యతలు కేటాయించేలా ప్రణాళిక రూపొందించారు. వసతి, బస్సులు, బస్టాండ్, అత్యవసర సేవలు, ఘాట్లు, మాస్టర్ కంట్రోల్ రూమ్, భక్తుల నడక మార్గాలు, ఆలయం, ఐఐపీ, వీఐఐపీ ఏర్పాట్ల కోసం ప్రత్యేక జోన్లను ప్రతిపాదించారు.తాత్కాలిక ఏర్పాట్లలో భాగంగా సుమారు 161 హెక్టార్లలో పార్కింగ్, 33 హెక్టార్లలో టెంట్ సిటీ, 10 హెక్టార్లలో హోల్డింగ్ ప్రాంతాలు, 4 హెక్టార్లలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రాంగణాలు, 2.5 హెక్టార్లలో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా ప్రతిపాదించారు. ధర్మపురిలో సుమారు 800 మీటర్ల మేర గోదావరి ఘాట్ల అభివృద్ధి, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు, కేశఖండన కేంద్రాలు, ఘాట్ల సుందరీకరణ, బ్రహ్మ పుష్కర కుండ అభివృద్ధి, జీవవైవిధ్య పార్కు, చెరువుల పునరుజ్జీవనం, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, మార్కెట్ వీధుల అభివృద్ధి, బస్టాండ్ ఆధునీకరణ, ఆలయ పరిసరాల్లో భక్తులకు అనుకూలమైన వసతుల కల్పన వంటి ప్రతిపాదనలను ఏజెన్సీ వివరించింది. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ప్రాంతాల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. భక్తుల రద్దీని నిరంతరం పర్యవేక్షించేందుకు అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, కీలక కూడళ్లు, ఘాట్లు, ఆలయ పరిసరాల్లో పోలీసు సిబ్బందిని నియమించడం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ, ఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీ, ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులుపాల్గొన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా : ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మొదటి పేజీ తరువాయి...
తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీ పాఠశాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన తెలుగు వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని సాయి విజ్ఞతకు సైకిల్ బహుమతిగా అందజేస్తానని ప్రకటించారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ..కాకా హయాంలో ఈ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించడం సంతోషంగా ఉందని, పాఠశాలకు రాగానే కాకా పేరును గుర్తుచేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాల సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తానని, వాటర్ ప్లాంట్ ఏర్పాటు, అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని కాకా ఎప్పుడూ చెప్పేవారని గుర్తుచేశారు. ఒకప్పుడు 11 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రస్తుతం 90 మంది విద్యార్థులు చదువుతున్నారంటే ఉపాధ్యాయుల కృషి, అంకితభావం అభినందనీయమన్నారు. విద్యార్థులను ఎలక్ట్రిక్ ఆటోలో పాఠశాలకు తీసుకురావడం, తిరిగి ఇళ్లకు చేర్చడం చూస్తుంటే ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తోందని ప్రశంసించారు.విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. విద్యారంగంలో పెద్దపల్లి జిల్లాను అగ్రగామిగా నిలిపి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతోందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని పేర్కొన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు కాకా గ్రోత్ ఫండ్‌ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలు, స్టార్టప్ ఐడియాలతో ముందుకు వచ్చి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆకాంక్షించారు.

కాటమయ్య కిట్లతో గీత కార్మికుల భద్రతకు భరోసా

మొదటి పేజీ తరువాయి.... కత్తి మీద సాము లాంటిదని, తాటి చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి గాయపడితే వారికి అందించే నష్టపరిహారం చాలా చిన్నదన్నారు. గీత కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించడంతో పాటు చెట్లపై నుంచి పడే ప్రమాదాలను నివారించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. గీత కార్మికులు ఈ రక్షణ కిట్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోని తాటిపల్లి--మోరపల్లి శివారులో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఈ పాఠశాల ద్వారా 2650 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.విద్యార్థులకు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్న కొందరు సీనియర్ నాయకులే, విద్యార్థుల భవిష్యత్తు కోసం రూ.200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు చేయడం విచారకరమని అన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ఎన్ని విమర్శలు వచ్చినా అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు.వీరాపూర్‌లో రూ. 10లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెళ్లి గంగారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రావు, సర్పంచులు గౌతమి వెంకటేష్,ఆకుల అంజయ్య గౌడ్, శ్రీరామ్ జయ, కృష్ణ మూర్తి,పాక్స్ చైర్మన్ లు తంగెళ్ల రమేష్, శ్రీనివాస్ గౌడ్, ఏనుగు మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారులు సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్,మహేందర్, తలారి రాజేష్,సురేందర్ నాయక్,ముఖీద్, స్పందన, తిరుపతి గౌడ్ రవి గౌడ్,గౌడ సంఘం సభ్యులు, గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర

మొదటి పేజీ తరువాయి...సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని, మత్తు పదార్థాల విని యోగం వల్ల వ్యక్తిగత జీవితంతోపాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉండేలా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. యూత్ పార్లమెంట్ వంటి కార్య క్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణా లు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమస్యలపై అవగాహన పెంపొందించేం దుకు దోహదపడతాయని తెలిపారు. 2047 వికసిత్ భారత్ సంకల్పంలో భాగస్వాములై బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ



చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 10 : జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు బారీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు 75 వేల రూపాయల స్కాలర్ షిప్ ను మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బారీ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల చదువుకు అండగా నిలువాలనే ఉద్దేశ్యంతో జగిత్యాల సెంట్రల్ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 75 మంది నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. ఒక్కో విద్యార్థికి నెలకు రూ. 500 చొప్పున అందిస్తున్నామని, రెండు నెలలకు కలిపి రూ. 75 వేలను విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ఇమ్రాన్, అజీమ్ రాహి, పట్వారి సాజీద్, పట్వారి ముజాహిద్, ఇర్ఫాన్, నసీం, ఆసిమ్, ఇర్షాద్, రెహాన్, షేన్నా, షజ్జీ ఫెరోజ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అమీనాబాద్ ఖమర్ మసీదు అధ్యక్షుడిగా మహ్మద్ అబ్దుల్లా

-మసీదు అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు కృషి చేస్తా



చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 10 : జగిత్యాల పట్టణంలోని అమీనాబాద్ ఖమర్ మసీదు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్లా, కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి,తమ ఎన్నిక గురించి వివరించారు.అనంతరం మహ్మద్ అబ్దుల్లా మాట్లాడుతూ మసీదు అభివృద్ధితో పాటు పలు సేవా కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తానని తెలిపారు.ముస్లిం సమాజ ఐక్యత,అభ్యున్నతి కోసం అందరినీ కలుపుకొని,ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖయ్యూమ్ (టిల్లు),షేక్ ఇర్ఫాన్,షేక్ జాకీర్,సయ్యద్ ఉమేర్, సయ్యద్ ఊజీర్, షేక్ సర్దార్, షేక్ ముజ్జు,సయ్యద్ మసూద్,షేక్ ఆసిఫ్, ఖాజీ తయాబ్ అలీ, షేక్ షాదుల్లా, ఎండీ అసాద్,ఎండీ ముస్తాద్ అహ్మద్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయాలని వినతి



చురకలు విలేకరి, కొడిమ్యాల, నవంబర్ 10 : కొడిమ్యాల పట్టణంలో మేర సేవా సంఘం, స్వర్ణకార సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కుల సంఘ నాయకులు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందజేశారు.కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి, కుల సంఘ భవనాలు ఐక్యతకు, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడతాయని వివరించారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి,నాసిరోద్దీన్,రావర్తి నర్సింగరావు, లక్ష్మణ్, గజ్జెల కరుణాచారి తదితరులు పాల్గొన్నారు.

సర్వే నం.138 భూమిని నిషేధిత జాబితాలో చేర్చాలి

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి,జగిత్యాల, నవంబర్ 10 :

జగిత్యాల పట్టణ పరిధిలోని సర్వే నంబర్ 138లోని ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ మంగళవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కు లేఖ అందించారు.యూవర్ రోడ్ కు ఆనుకుని ఉన్న సర్వే నం.138లోని 0-20 గుంటల భూమి మున్సిపల్ పార్క్, ఫైర్ స్టేషన్ తో పాటు మున్సిపాలిటీ హక్కులు కలిగి ఉందన్నారు.1952లో పెట్రోల్, డీజిల్,కిరోసిన్ అవుట్ లెట్ లేకపోవడం తో కొంత భాగం కేటాయించగా, కేవలం 0-04 గుంటల్లోనే అవుట్ లెట్ ఏర్పాటు అయ్యిందని, మిగతా 0-16 గుంటలను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ తీర్మానం నంబర్ 140 తేదీ 30-11-2004 ద్వారా ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు మున్సిపాలిటీ చర్యలు చేపట్టగా, భూ ఆక్రమణదారులు హైకోర్టును ఆశ్రయించారని, రిట్ పిటిషన్ నంబర్లు 18940/2004, 1623, 2604, 18298/2005 పిటిషన్లను 16-10-2008న హైకోర్టు కొట్టివేసిందని, యాజమాన్య హక్కులు ఉంటే సివిల్ కోర్టును ఆశ్రయించాలని తీర్పు ఇచ్చిందని లేఖలో వివరించారు. ఆ తర్వాత దాఖలైన రిట్ అప్పీల్ నంబర్లు 1650, 1664/2008 లో డివిజన్ బెంచ్ మున్సిపల్ తీర్మానాన్ని సమర్థిస్తూ, యాజమాన్య హక్కులకు సంబంధించి సివిల్ కోర్టులో తేల్చుకోవాలని తీర్పు ఇచ్చిందని, దాదాపు 17 ఏళ్లు గడిచినా కక్షిదారులు గానీ,మున్సిపాలిటీ గానీ సివిల్ కోర్టును ఆశ్రయించలేదని తెలిపారు. పెట్రోల్ బంక్ కేటాయింపు పేరుతో సర్వే నం.138 ఏరియా 0-20 గుంటలపై యాజమాన్య హక్కులు ఎవరికీ ధృవీకరించబడలేదన్నారు.మున్సిపాలిటీ సివిల్ కోర్టును ఆశ్రయించి హక్కుల కోసం చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి,పురపాలక శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ కు, కలెక్టర్ కు, ప్రజావాణి ద్వారా కమిషనర్ కు విజ్ఞప్తి చేసినా స్పందన లేదన్నారు. పురపాలక పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్ నుంచి మెమో నంబర్ 1036499/2026/పీఎల్‌జీ1 తేదీ 12-08-2026 ద్వారా ఆదేశాలు వచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఇది రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని తెలుపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా సర్వే నం.138 మొత్తం విస్తీర్ణాన్ని నిషేధిత ఆస్తి జాబితాలో చేర్చడంతో పాటు, భూ భారతి చట్టంలోని సెక్షన్ 22-ఎ లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీకి సంబంధించిన 0-20 గుంటల యాజమాన్య హక్కుల ధృవీకరణకు, ఆక్రమణకు గురైన భూమిని తిరిగి రాబట్టుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

అదుపుతప్పి బోల్తాపడ్డ ఆటో

-ఆరుగురి పరిస్థితి విషమం

శుభకార్యానికి వెళ్తుండగా ఘటన



చురకలు ప్రతినిధి,జగిత్యాల,నవంబర్ 10 : శుభకార్యానికి వెళ్తుండగా ఆటో బోల్తా పడి10మంది తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన వారు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని రేగుంటలో జరుగుతున్న శుభకార్యానికి ఆటోలో బయలుదేరారు. ఆటో అరపేట శివారులోకి రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో 10 మందికి గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను బయటకు తీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్షతగాత్రులను మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జగిత్యాల, కరీంనగర్, నిజామాబాద్ ఆసుపత్రులకు తరలించారు.మిగిలిన వారికి మెట్ పల్లి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొండగట్టు చందనోత్సవానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వానం





చురకలు విలేకరి, మల్యాల, నవంబర్ 10 : శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో నిర్వహించనున్న చందనోత్సవం, మహా సంప్రోక్షణ మహోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆలయ అధికారులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును, ఉన్నతాధికారులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనా రెడ్డి,ప్రధానార్చకులు చిరంజీవ స్వామి, వేద పండితులు పెద్దన్న శర్మ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వ్యాపారులపై ఈ-పెట్ కేసులు

-జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10 : పట్టణంలోని రహదారులపై దుకాణ సామగ్రిని ఉంచి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తే దుకాణ యజమానులపై ఈ-పెట్ కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీతో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రహదారులు ఇప్పటికే ఇరుకుగా మారాయని తెలిపారు. దీనికితోడు కొంతమంది వ్యాపారులు దుకాణాలకు సంబంధించిన సామగ్రిని రోడ్లపైకి తీసుకొచ్చి ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. రోడ్లపై సామగ్రి పెట్టకుండా దుకాణాల పరిధిలోనే ఉంచుకోవాలని వ్యాపారులకు ప్రతిరోజూ సూచిస్తున్నప్పటికీ కొందరు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఇకపై రహదారులపై సామగ్రిని ఉంచి రాకపోకలకు ఇబ్బంది కలిగించే వ్యాపారులపై గుర్తించిన ప్రాంతాల్లో వెంటనే ఈ-పెట్ కేసులు నమోదు చేసి కోర్టుకు అప్పగిస్తామని హెచ్చరించారు. ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ మల్లేష్ సూచించారు. ముఖ్యంగా దుకాణాలకు సంబంధించిన సామగ్రితో పాటు గోసైన్ బోర్డులను కూడా తమ దుకాణాల పరిధిలోనే ఏర్పాటు చేసుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10 : జగిత్యాల – నిజామాబాద్ జాతీయ రహదారిపై గాంధీనగర్ వద్ద చేపడుతున్న వంతెన నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరిశీలించారు.రాయికల్ మండలానికి వెళ్తున్న సందర్భంగా పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు.తాగునీటి పైప్ లైన్ దెబ్బతినడంతో పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, నాయకులు సమీండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ స్వప్న గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మర్షి పితామహ పత్రీజీ జయంతి వేడుకలు



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (10) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్ కొత్తూరు గ్రామ శివారులో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని పిరమిడ్ ధ్యాన కేంద్రం లో బ్రహ్మర్షిపితామహ పత్రీజీ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ధ్యాన మాస్టర్లు, ధ్యాన సాధకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా కేక్ తయారు చేసి, అందరూ కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు.పత్రీజీ చూపిన ధ్యాన మార్గాన్ని స్మరించుకుంటూ పిరమిడ్ కేంద్రంలో సామూహిక ధ్యాన కార్యక్రమం నిర్వహించారు.ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆధ్యాత్మిక చింతన పెంపొందుతాయన్నారు. హాజరైన ధ్యాన సాధకులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో వేములకుర్తి, కోజన్ కొత్తూరు, కేశాపూర్,యామాపూర్ తదితర గ్రామాలకు చెందిన ధ్యాన మాస్టర్లు,ధ్యానులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న సినీ నటుడు శ్రీకాంత్



చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 10 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామిని మంగళవారం సినీ నటుడు శ్రీకాంత్ అయ్యప్ప మాలధారణలో దర్శించుకున్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు గోత్రనామాలతో పూజలు చేసి ఆశీర్వచనం అందించారు. కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం ఇది నాలుగోసారి అని శ్రీకాంత్ తెలిపారు. స్వామివారిని నమ్ముకుంటే భక్తులకు ఎలాంటి కష్టాలు ఉండవని, కొండగట్టు అంజన్న కోరిన కోర్కెలు తీర్చే దేవుడని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఆయురా రోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ జరుగుతోందని వెల్లడించారు. దర్శనం అనంతరం ఆలయ పరిసరాల్లో భిక్షాటన చేస్తున్న వారికి ఆర్థిక సహాయం అందజేశారు.

ఏఎంసీ డైరెక్టర్ ఇమాంబాయిని సన్మానించిన నాయకులు



చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 10 : ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన ఏఏంసి బోప్పాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమామ్ బాయిని ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్ నాయకులు కస్తూరి ప్రవీణ్ రెడ్డిలు శాలువాలు కప్పి సన్మానించారు.

ఎల్‌నినోను ధైర్యంగా ఎదుర్కోవాలి

-మండల అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలి
-ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలి
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (10) : మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని స్పష్టం చేశారు.మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో 45 రోజుల అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరై మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రతిశాఖకు సంబంధించిన అధికారులు తమ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న పనులు తదితర వివరాలను సమావేశంలో చదివి వినిపించారు.

అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరం..

మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఒక శాఖకు సంబంధించిన సమస్య మరో శాఖతో ముడిపడి ఉన్నప్పుడు అధికారులు పరస్పరం సంప్రదించుకుని పరిష్కార మార్గాలు అన్వేషించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యానికితావులేకుండా చూడాలని అన్నారు.

ఎల్‌నినో పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి..

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణం లో చోటుచేసుకునే మార్పులు, వ్యవసాయ రంగంపై పడే ప్రభావం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు అవసరమైన సూచనలు,సలహాలు అందించడంతో పాటు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అర్హులైన రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి...

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి సరైన స్పందన అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య నిరంతర సమన్వయం ఉండాలని, గ్రామస్థాయిలో గుర్తించిన సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారి జయరాజ్, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో సీహెచ్ గణేష్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడిగా ఎండీ అహ్మద్ పాషా

-ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్ చార్జిగా శంకర్ సాధు
-తెలంగాణ రక్షణ సమితి (డెమొక్రటిక్)లో కీలక నియమకాలు



చురకలు ప్రతినిధి,హనుమకొండ నవంబర్ 10 : తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) పార్టీలో సంస్థాగత బలోపేతంలో భాగంగా నూతన నియామకాలు చేపట్టారు. పార్టీ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడిగా ఎండీ అహ్మద్ పాషాను, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా శంకర్ సాధును నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సరాల సత్యనారాయణ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు నూతనంగా నియమితులైన నాయకులకు రాష్ట్ర అధ్యక్షుడు సరాల సత్యనారాయణ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ సాధు, ఎండీ అహ్మద్ పాషా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సరాల సత్యనారాయణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.



విద్యుత్ సరఫరాకు అంతరాయం



- మూడు గంటల పాటు విద్యుత్ నిలిపివేత
- ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ ఏఈ శ్రీరాములు సతీష్

చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (10) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని 132/33 కేవీ గోదూర్ పెద్ద సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఏ ఈ శ్రీరాముల సతీష్ మంగళవారం తెలిపారు. గోదూర్ పెద్ద సబ్ స్టేషన్ నుండి యామాపూర్, వేములకుర్తి సబ్‌స్టేషన్లకు సరఫరా అయ్యే 33 కేవీ గోదూర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చేయటం జరుగుతుందని, మండలంలోని తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్దిపూర్, మూలరాంపూర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని,విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, విద్యుత్ లైన్ల నిర్వహణ పనులకు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ సతీష్ కోరారు.

సర్పంచ్ కుటుంబానికి అండగా మాదిగ సంఘం

-దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేయాలి
-నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి
-మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య డిమాండ్



చురకలు పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,కమాన్ పూర్ (మంథని) నవంబర్ 10 : మంథని మండలం పుట్టపాక గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు, ఆయన కుటుంబ సభ్యులపై అనుచితవ్యాఖ్యలు చేస్తూ దుర్భాషలాడిన నగరంపల్లి గ్రామ ఉపసర్పంచ్ తిరుపతి రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా నిందితుడిని వెంటనే అరెస్టు చేయడంతో పాటు, అతనికి సహకరించిన వారిపై కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, హత్యాయత్నం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు.ఈ ఘటన నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి పుట్టపాక గ్రామానికి చేరుకుని సర్పంచ్ కన్నూరి రాజబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించి, మనోధైర్యం నింపారు. ఈ సందర్భంగా రామగిరి లావణ్య బాధిత కుటుంబానికి సంఘీభావం ప్రకటిస్తూ, సామాజికంగా, న్యాయపరంగా అండగా నిలుస్తామని తెలిపారు.అలాగే మంథని అంబేద్కర్ సెంటర్‌లో బాధిత కుటుంబానికి నిందితుడు క్షమాపణ చెప్పి, వారి కాళ్లు మొక్కిన తర్వాతే అతడిని రిమాండ్‌కు పంపించాలని పోలీసులను కోరినట్లు లావణ్య తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులందరిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు చెందిన మాదిగ సామాజిక వర్గ నాయకులు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

సత్సంగ సదనం 66వ వార్షికోత్సవ

ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన అధ్యక్షులు లక్ష్మారెడ్డి

-భక్త సంఘంలో ఈనెల 12 వ తేదీ నుండి 20వ తేదీ వరకు శ్రీమద్భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞం



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 10 :

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని (భక్త) సత్సంగ సదనంలో 66వ వార్షికోత్సవం సంధ్భంగా ఈనెల 12వ తేదీ నుండి 20వ తేది వరకు శ్రీమద్భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞం నిర్వహిస్తునట్టు సత్యంగ సదనం శ్రీశ్రీశ్రీసరస్వతి గోవిందా రాజులచారి టేబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రతిరోజూ ఉదయం,9గంటల నుండి మధ్యాహ్నం భాగవత ప్రవచనాలు, సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈనెల 13వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఉదయం 9:00 గంటల వరకుమధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పౌరాణిక ప్రవర ప్రవచన చక్రవర్తి శ్రీ శృంగేరి శారద పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రి ప్రియ శిష్యులు బ్రహ్మశ్రీ డాక్టర్ గారెపల్లి మహేశ్వర శర్మ శ్రీమద్భావగత సప్తహం కన్నుల పండుగగా జరుగును, 13వ తేదీ నుండి ప్రతినిత్యము సత్సంగ సదనములో ఉదయం ఆరు గంటల నుండి 8 గంటల వరకు ప్రభాత బేరి గీత పారాయణము సూర్యనమస్కారములు సాయంత్రం 7:00 గంటల నుండి రాత్రి 8 :00గంటల వరకు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి సత్సంగ సదనం అధ్యక్షులు బోధనలు చేస్తారు.ఈనెల 20వ తేదీన శుక్రవారం ఉదయం నగర సంకీర్తన అనంతరం లిఖిత రామకోట స్తూపం నందు శ్రీరామ శ్రీరామ నామస్మరణతో భక్తులతో కలిసి అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2:00గంటల నుండి 4:00 గంటల వరకు హరికథ భాగవతారిని శ్రీమతి వవిలాల నాగరాణి చే కళ్యాణం హరికథ కార్యక్రమం ఉంటుంది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసు గుప్తా పేర్కొన్నారు.

ఫోర్ వే లైన్ రోడ్డు పనులకు సర్వే

-మంథని ఎమ్మార్వో ఆరిఫోద్దీన్





చురకలు పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) నవంబర్ 10 : మంథని గోదావరి నది నుండి అంగుళూరు శివారు వరకు ఫోర్ వే లైన్ రోడ్డు పనులకు సర్వేపల్లి మంగళవారం మంథని తహసిల్దార్ ఆరిఫోద్దీన్ నిర్వహించారు. గోదావరి నదిపై 260 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జ్ నుండి మంథని, విలోచవరం,కూచిరాజు పల్లి, అంగుళూరు శివారు వరకు 120 ఫీట్లతో ఫోర్ వే లైన్ రోడ్డు నిర్మించనున్నారు.ఇందుకుగాను మంథని శివారులో 33 ఎకరాల 18 గుంటలు, విలోచవరంలో 9.4,కూచిరాజుపల్లిలో 16.33 మొత్తం 79 ఎకరాల భూమిని రైతులను సేకరించినున్నట్లు ఎమ్మార్వో తెలిపారు.జిల్లా కలెక్టర్,ఆర్డీవోల ఆదేశాల మేరకు రైతుల సమక్షంలో సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంథని ప్రాంత అభివృద్ధికి తమ పూర్తి గా సహకరిస్తామని రైతులు మూల పురుషోత్తం రెడ్డి,ఎక్కేటి అనంతరెడ్డి, లోకే మనోహర్,మహావాది విజయ కుమార్,లోకే శరత్,వెంకట్ రెడ్డి, గట్టు కృష్ణ లు తెలిపారు.మంథని గోదావరి నది నుండి శివ్వారంకు బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయితే మంథని ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని వారు తెలిపారు.మంత్రి శ్రీధర్‌బాబు చేపడు తున్న అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తిగా మద్దతుగా ఉంటామని వారు తెలిపారు.ఈ కార్య క్రమంలో జిపిఓ శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

ఎంపీ గడ్డం వంశీ పై నిరాధార ఆరోపణలు మానుకోవాలి



చురకలు ప్రతినిధి మంథని, నవంబర్ 10 : పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ పై అనవసరమైన విమర్శలు,ఆరోపణలు చేయడం మంత్రి శ్రీధర్‌బాబు ఇప్పటికైనా మానుకోవాలని గడ్డం వంశీ అభిమాన కార్యకర్త చిత్తవేణి హరీష్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. నలభై సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే నాయకులు,మూడున్నర సంవత్సరాల కాలంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎంపీ గడ్డం వంశీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఒకసారి పరిశీలించాలని ఆయన కోరారు.ఆయన చేసిన పనులు, ప్రజలకు అందించిన సేవలు పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలందరికీ తెలుసని తెలిపారు. తమ కార్యకర్తలతో వరుసగా ప్రెస్‌మీట్లు పెట్టించి ఎంపీపై విమర్శలు చేయించడం, ఆయన ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నించడం సరైన పద్ధతి కాదన్నారు. రాజకీయ విమర్శల కంటే అభివృద్ధి పనుల ద్వారా సమాధానం చెప్పడం ఉత్తమమన్నారు. ముఖ్యంగా గడ్డం వంశీకృష్ణ తన విశాఖ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి అండగా నిలుస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని చెప్పారు.అనేక ప్రాంతాల్లో బోర్‌వెల్స్ ఏర్పాటు చేయించడం,ప్రజలకుఅవసరమైన సహాయ సహకారాలు అందించడం, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతో ట్రస్ట్ ద్వారా సహాయం చేస్తున్న వ్యక్తిపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.రాజకీయ విమర్శలు పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని,ఎంపీ చేస్తున్న పనులను అడ్డుకోవడం కాకుండా అభివృద్ధి పనుల్లో పోటీపడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎవరు సేవ చేస్తున్నారు,ఎవరు అభివృద్ధి చేస్తున్నారు అన్నది ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు రవీందర్‌కు ఘన సన్మానం



చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 10 : కాళేశ్వరం నీటిని ఎత్తిపోసి రైతుల పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు 400 కి.మీ మహా సైకిల్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బొడ్డు రవీందర్‌ను వీణవంక మండలం హిమ్మత్‌నగర్‌లో స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్‌పై రాజకీయ కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తూ నీళ్లను కిందికి వదిలేస్తున్నారు.ఇది 'కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు' అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మోటార్ల ద్వారా నీటిని లిఫ్ట్ చేసి ఎండుతున్న పంటలను రక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కర్నకంటి నవ్య-భాస్కర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గెల్లు రమేష్, నాయకులు ఆకుతోట ఉమ్మయ్య, బోంతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 10 : కొత్త లైన్ వేయడం, మరమ్మతుల కారణంగా నేడు బుధవారం ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు టౌన్-3 సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజనల్ ఇంజనీర్ కె. గంగారం తెలిపారు. భవానీనగర్, హరిహర కాలనీ, అయ్యప్పగుడి, శాంతినగర్, హనుమాన్ నగర్, హీరో షోరూం ఏరియా, కరీంనగర్ రోడ్, కరీంనగర్ డైరీ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని డిఈ కె. గంగారం కోరారు.

ప్రజావాణి ఫిర్యాదుపై పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

-మౌలిక వసతుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



చురుకలు ప్రతినిధి,కరీంనగర్, నవంబర్ 10 : ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదుపై జిల్లా అదనపు కలెక్టర్ డా.అశ్విని తనాజీ వాకాడే మంగళవారం కరీంనగర్‌లోని హుస్సేనిపుర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో నెలకొన్న పరిస్థితులను పరిశీలించి,విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను త్వరితగతిన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు,పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల వివరాలను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం లో జాప్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

సూరమ్మ మృతికి మాజీ సర్పంచ్ సంతాపం



చురుకలు విలేఖరి వీణవంక నవంబర్ 10 : అనారోగ్యంతో మృతి చెందిన కట్టుకోజుల సూరమ్మ భౌతికకాయానికి మాజీ సర్పంచ్ పోతుల నరసయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుమారుడు కట్టుకోజుల ప్రకాష్‌కు రూ.2,000ఆర్థిక సాయం అందజేసి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట సదయ్య,సంపత్,సతీష్,అనిల్ ఉన్నారు.

నివాళులర్పించిన మాజీ మావోయిస్టులు



చురుకలు (పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి)కమాన్‌పూర్ నవంబర్ 10 : మాజీ మావోయిస్టు ఆరెల్లి కొమురయ్య గౌడ్ మాతృమూర్తికి మాజీ మావోయిస్టు నేతల ఘన నివాళులు అర్పించారు.పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామాయపల్లి గ్రామానికి చెందిన రామగిరి మండల తాజామాజీ మావోయిస్టు ఆరెల్లి కొమురయ్య గౌడ్ మాతృమూర్తి ఆరెల్లి గట్టుమల్లు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యులు తిప్పిని తిరుపతి అలియాస్ దేవుజీ,మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ (సత్తన్న), సికాస వ్యవస్థాపకులు హుస్సేన్ అలియాస్ శంకరన్న తదితరులు బుధవారం పేటలోని ఆరెల్లి కొమురయ్య గౌడ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆరెల్లి గట్టుమల్లు మృతి వివరాలను ఆరెల్లి కొమురయ్య గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాతృమూర్తిని కోల్పోయి విషాదంలో ఉన్న ఆరెల్లి కుటుంబ సభ్యులను ఓదార్చి,ఈ కష్ట సమయంలో వారికి ధైర్యం చెప్పారు.

చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీకి ఏర్పాట్లు

-ఈ నెల 12 నుంచి 18వ తేదీ వరకు అర్హులకు పత్రాల అందజేత

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశం



చురుకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట నవంబర్ 10 : చేయూత సామాజిక భద్రత పథకం కింద జిల్లాలో కొత్తగా ఎంపికైన అర్హులకు పెన్షన్ మంజూరు అర్హత పత్రాల పంపిణీకి పకర్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో డీఆర్డీఓ, చేనేత జౌళి, వైద్య ఆరోగ్య, ఎక్సైజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, దయాలసిస్ బాధితుల నుంచి ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అర్హుల ఎంపిక కోసం మండల, జిల్లా స్థాయి అధికారుల ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించినట్లు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అర్హులైన లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు అర్హత పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ ప్రయోజనం అందేలా పరిశీలన ప్రక్రియను పూర్తి చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ ,ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, ఏడీ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ సంతోష్,డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ తదితరులు పాల్గొన్నారు.

డంప్ యార్డ్ సమస్య మూడు ప్రధాన పార్టీల పాపమే

-తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్



చురుకలు ప్రతినిధి కరీంనగర్, నవంబర్ 10 : కరీంనగర్ నగర పాలక సంస్థలో ఏళ్ల తరబడి అధికారాన్ని అనుభవించిన మూడు రాజకీయ పార్టీలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేక పోయాయని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు అన్నారు. కరీంనగర్ డంపింగ్ యార్డ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి, మొన్నటి వరకు నగర పాలక సంస్థలో అటు రాష్ట్రంలో అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ పార్టీకి కరీంనగర్ ప్రజల ఆరోగ్యం విషయం పట్టింపు లేదని ఈ కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు డంప్ యార్డ్ తరలింపు విషయంలో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తుందని వారు అన్నారు.ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తరువాత మరో మాట చెప్పడం ఈ మూడు పార్టీల నాయకులకు అలవాటుగా మారిందని వీళ్ళు కరీంనగర్ ప్రజలకు చేసిందేమిటో చెప్పాలి. ప్రజలు దుర్వాసనతో, కాలుష్యంతో, అనారోగ్య భయాలతో ఇబ్బందులు పడుతున్న వీరికి ఎందుకు ప్రజలు గుర్తుకు రావడం లేదు. డంప్ యార్డ్ సమస్యపై ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదు, ప్రజలకు మీరు ముగ్గురు ప్రజా ప్రతినిధులుగా మీరు చూపించే పరిష్కారం ఎమిటో కరీంనగర్ నగర ప్రజలకు చెప్పాలి. చెత్త రీసైక్లింగ్ పేరుతో కోట్ల రూపాయలు ప్రజల డబ్బులను దోపిడీ చేసేందుకు అవకాశంగా మార్చు కోవాలని ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి కొందరి ప్రయోజనాలకు వేదికగా మార్చడాన్ని తెలంగాణ రక్షణ సేన చూస్తూ ఊరుకోదు.గతంలో బీఆర్ఎస్ పాలనలో కీలకంగా ఉన్న వ్యక్తులు నేడు బీజేపీ పార్టీలో ఉన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ సమస్యపై తీసుకున్న చర్యలు శూన్యం. స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ డంప్ యార్డ్ కు వెళ్ళి ప్రజలకు ఇచ్చిన హామీల కూడ అమలుకు నోచుకోలేదు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహార్‌లాల్ కట్టర్ ను తెచ్చిన డంప్ యార్డ్ సమస్యకు పరిష్కారం దొరక లేదని. ఈ మూడు పార్టీల నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం విమర్శలు పక్కనపెట్టి ప్రజలకు సమాధానం చెప్పాలి. కరీంనగర్ ప్రజలకు కావలసింది రీసైక్లింగ్ కాదు. డంప్ యార్డ్ తరలింపు ద్వారా శాశ్వతమైన పరిష్కారం కావాలి.కరీంనగర్ ప్రజలు మీకు ఓట్లు వేసింది మీ రాజకీయ ఆధిపత్యం కోసం కాదని ఆరోగ్యంతో కూడిన అభివృద్ధి కొరకు మిమ్మల్ని ఎన్నుకున్నారని ప్రజల ఓట్లతో గెలిచి పదవులు అనుభవిస్తూ ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తే ప్రజాక్షేత్రంలో మీకు తగిన గుణపాఠం తప్పదని డంప్ యార్డ్ సమస్య పరిష్కారమయ్యే వరకు తెలంగాణ రక్షణ సేన ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నగర పార్టీ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా కమిటీ సభ్యురాలు కొర్ని పద్మ, జిల్లా అధికార ప్రతినిధి కుతాడి శ్రీనివాస్, జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి పొన్నం శిరీష, జిల్లా ఎంబిసి అధ్యక్షా కార్యదర్శులు శ్రీరాముల రమేష్, దీటి రమేష్, బిసి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేణి రాజేందర్, జిల్లా సీనియర్ నాయకులు గర్నకుర్తి విద్యాసాగర్, యువజన విభాగం నాయకులు రాగతి సందీప్, నునుగొండ పవన్ తదితరులు ఉన్నారు.

లో వోల్టేజి సమస్య తీర్చడానికే నూతన ట్రాన్స్ఫార్మర్

-ఎస్ ఈ గంగాధర్



చురుకలు (పెద్దపల్లి జిల్లా ప్రతినిధి) కమాన్‌పూర్ నవంబర్ 10 : లో వోల్టేజ్ సమస్య తీర్చడానికి రామగిరి మండలం రత్నాపూర్ సబ్ స్టేషన్ లో ఫైవ్ ఎం వి ఏ ట్రాన్స్ఫార్మర్ ను బిగించడం జరిగిందని పెద్దపల్లి జిల్లా ఎంపీడీసీఎల్ ఎస్ ఈ గంగాధర్ అన్నారు. రామగిరి మండలంలోని రత్నాపూర్ సబ్ స్టేషన్ లో నూతన ట్రాన్స్ఫార్మర్ను ఆయన ప్రారంభించారు. విద్య సమస్య తీర్చడానికి ప్రభుత్వం నూతన ట్రాన్స్ఫార్మర్లను బిగిస్తోందని పేర్కొన్నారు. విద్యుత్ సమస్య ఏదైనా సిబ్బందికి తెలిపితే వెంటనే సమస్యకు పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని ఎస్ ఇ అన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని డి ఈ ప్రభాకర్ ప్రభాకర్ డి ఈ ఎం ఆర్ టి శ్రీనివాస్ రెడ్డి ఎం ఆర్ టి ఏఈ రాయమల్లు, రాజలింగం ఎస్ఎల్ఐ మౌలానా, ఎల్ ఎం భూమయ్య, శివా ఏ ఎల్ ఎం లు రమేష్ మరియు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమం ఎండమావేనా..?

దేశంలోని పౌరులందరికీ ఎలాంటి వివక్ష, పక్షపాతం లేకుండా సమాన హక్కులు, సమాన అవకాశాలు లభ్యం కావాలని భారతరాజ్యాంగం చెబుతోంది. కాని 7దశాబ్దాలా స్వతంత్ర భారతంలో పేదలు, బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు,అవకాశాలు లభిస్తున్నాయా?అన్నది సమాధానం కోసం తడుముకోవాల్సిన ప్రశ్న. ఎందుకంటే గత 70ఏండ్లకు పైగా ఒక పెద్దమానవ సమూహం మనదేశంలో వివక్షకు, అన్యాయానికి, అవకాశాల లేమికి, హక్కుల ఉల్లంఘనకు గురవుతూనే ఉంది.దేశస్వాతంత్ర్యం కోసం అన్ని వర్గాల ప్రజలు ప్రాణాలకు తెగించి పోరాడారు.అందులో ఈదేశ మూలవాసులైన ముస్లిమ్ మైనారిటీల పాత్ర అమోఘం,చిరస్మరణీయం. మాతృభూమి విముక్తికోసం ప్రాణాలను పణంగా పెట్టి, బ్రిటిష్ ముష్కరులతో తలపడిన ముస్లిమ్ వీరులు చరిత్రలో మనకు కోకొల్లలుగా కనిపిస్తారు. అసంఖ్యాక మంది త్యాగధనుల అసామాన్య,అనుపమాన బలిదానాల ఫలితంగా భారత దేశం దాస్య శృంఖలాలను తెంచుకొని స్వేచ్ఛా విహంగంలా శాంతి,సామరస్యాల నాగరికతను పుణికి పుచ్చుకొని లౌకిక, ప్రజాస్వామ్య గమ్యం వైపుకు ప్రస్థానం చేసింది.నిజానికి పరాయి బానిసత్వం నుండి విముక్తి పొందిన తరువాత ప్రజల జీవితాలు మారిపోవాలి. వారి జీవనప్రమాణాలు అనూహ్యంగా మెరుగుపడాలి.అన్నిటికీ మించి వారి ఆత్మ విశ్వాసానికి ఆకాశమే హద్దుకావాలి.కాని మన దేశంలోని ఒక పెద్దరెండవ మెజారిటీ వర్గమైన ముస్లిముల పరిస్థితి అలాలేదు.'గొరైకు బెత్తెడు తోక'చందంగా వారి అభివృద్ధి 'ఎక్కడ వేసినగొంగడి అక్కడే' అన్నట్లుంది.వారి జీవనప్రమాణాల్లో చెప్పుకోదగిన మార్పులేవీ అంతగా సంభవించలేదు.ఆత్మన్యూనత, అభద్రతా భావం వారిని వెంటాడుతూనే ఉంది. అనుమానపు దృక్కులు వారిని చిత్రవధ చేస్తూనే ఉన్నాయి.ఈనాటికీ దేశ ముస్లిమ్ జనాభాలో అరవైశాతం మంది ప్రజలు దారిద్ర్య రేఖ దిగువన దుర్భర జీవనం గడుపుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అత్యధిక శాతం మందికి సొంత వ్యవసాయాలు గాని, సొంతవ్యాపారాలు గాని, కనీసం సొంత ఇళ్ళుకూడా లేవు.సైకిళ్ళు, తోపుడుబళ్ళ పై చిన్నచిన్నవ్యాపారాలు చేసుకుంటూ, గొడుగులు తాళాలు బాగుచేసుకుంటూ, మాట్లు వేసుకుంటూ,రిక్షాలు, అద్దెఆటో లు నడుపుకుంటూ,పాన్ డబ్బాలు నిర్వహించుకుంటూ,కూలి నాలి చేసుకుంటూ బ్రతుకులు వెళ్ళదీసు కుంటున్నారు.కూడు,గూడు,గుడ్డ అన్న కనీస రాజ్యాంగ హామీ కూడా వీరికి వర్తించడం లేదు.అక్షరాస్యతా శాతం అతి హీనం.ఉన్నత స్థాయి విద్యనభ్య సించిన వారిని, ప్రభుత్వఉద్యోగాలు చేస్తున్నవారిని, చట్టసభల్లో కాలు మోపిన వారిని ప్రభుత్వాలు అమలు వేళ్ళపైలెక్కించవచ్చు. చేస్తున్నఏసంక్షేమ పధకాలూ వారికి అందవు. ఎన్నో కమిటీలు, కమీషన్లు వారి జీవన స్థితి గతుల్ని, వారి వెనుకబాటును, దాని కారణాలనువివరంగా తెలియ జేశాయి. సమస్యల పరిష్కారానికి సూచనలూ, వారి సంక్షేమానికి చేపట్టవలసిన చర్యలనూ సిఫారసుచేశాయి. జస్టిస్ గోపాల్ సింగ్ కమిషన్ మొదలు జస్టిస్ రాజేందర్ సచార్ కమిషన్ వరకు దేశంలోని ఇతర అన్నివెనుక బడిన వర్గాలకంటే ముస్లిమ్ సముదాయం మరింత వెనుకబాటుకు,అణచి వేతకు, అవకాశాల లేమికి గురై ఉందన్నపచ్చి నిజాన్ని వెల్లడించాయి.ఈ దుస్థితికి ప్రధానకారణం పాలక వర్గాలే అన్నది జగమెరిగినసత్యం. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగావాడుకొని అన్ని పార్టీలూ లబ్ధిపొందాయి.విచిత్రం ఏమిటంటే,భారత దేశ స్వాతంత్రో ద్యమంలో కించిత్ ప్రమేయం గాని, భాగస్వామ్యం గాని లేని సంఘ్ పరివార్ శక్తులు నేడు అధికార పీఠం పైకూర్చొని దేశభక్తిపై పేటెంట్ హక్కులు తమకే ఉన్నాయని బోకిరిస్తూముస్లిమ్ మైనారిటీల హక్కులపై దాడిచేస్తున్నాయి. బాబ్రీ,గోద్రా,దాద్రీ,సంఝౌతా, ముజహర్ నగర్,అఖ్లాక్,జునైద్ పహ్లూఖాన్ ఏ ఘటన కావచ్చు..పేరు ఏదైనా కావచ్చు..ఇలాఎన్నో...ఈ మతోన్మాద శక్తులు సాగించిన ఆకృత్యాలు అన్నీఇన్నీ కావు.ముస్లిములు దేశం విడిచి వెళ్ళిపోవాలని,ముస్లిమ్ రహిత భారత దేశమే తమ లక్ష్యమని బహిరంగ ప్రకటనలు చేసేపాలకులు మైనారిటీల సంక్షేమం గురించి ఆలోచిస్తారని ఎవరైనా భావిస్తే ఎండమావుల్లో నీళ్ళువెదకడమే అవుతుంది.పాలకులను గురించి ఇటువంటి అభిప్రాయం కలగడానికి ప్రధానకారణం, స్వయంగా వారే నియమించినకమిటీలు, కమీషన్ల సిఫారసులను అమలు చేసేఉద్దేశ్యం లేనట్లుగా వారి వ్యవహార సరళి ఉండడం. కేవలం గాలిమాటలే తప్ప, చేతల్లో ఎక్కడా మైనారిటీల సంక్షేమం పట్ల చిత్తశుద్ధిఉన్నట్లు కనబడదు. అంటే ఈ కమిటీలు,కమీషన్లన్నీ కేవలం వారిని మభ్యపెట్టడానికి, వారి ఓటు బ్యాంకు దారి మళ్ళకుండా కాపాడుకోడానికి తప్ప మరొకటి కాదన్నవిషయం దీనిద్వారా స్పష్టంగా అర్థమౌతోంది. ఎందుకంటే జస్టిస్ సచార్ కమిటీ తన నివేదిక సమర్పించి కూడా దశాబ్దకాలం దాటిపోయింది.నిజానికి దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయబద్ధంగా, రాజ్యాంగ పరంగా వారికి లభించవ లసినహక్కులు,అవకాశాలు,అభివృద్ధి ఫలాలు లభించినప్పుడే 'స్వతంత్ర భారత' భావనకు పరిపూర్ణత చేకూరుతుంది. 'దేశస్వాతంత్రఫలాలు, సమానఅవకాశాలు అందరికీ' అన్నరాజ్యాంగ హామీకి సార్థకత సిద్ధిస్తుంది. అలాకాకుండా దేశంలోని ఏఒక్క వర్గం ప్రజలైనా వివక్షకు, పక్షపాతానికి, అణచివేతకు, అవకాశాల లేమికి, న్యాయ నిరాకరణకు గురైతే దేశం ప్రగతీ వికాసాల బాటలో పయనించడం, నాగరిక లక్షణాలతో విలసిల్లడం అసాధ్యం.కనుక, పాలక పక్షాలు ఇప్పటికైనా స్పందించి దేశప్రజలకు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ, బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ రాజ్యాంగం కల్పించినటువంటి హక్కుల్ని వారికి అందించాలి. దేశంలోని ఇతర వెనుక బడినవర్గాల వారి వృద్ధివికాసాలకోసం ఏ రకమైన చర్యలు చేపట్టడం జరుగుతుందో, అలాంటి చర్యలనే మైనారిటీల సంక్షేమం కోసం చేపట్టాలి. ముస్లిమ్ సముదాయానికి వారి జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ, పంచాయితీ మొదలు పార్లమెంటు వరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి.ముస్లిముల సంక్షేమానికి అరకొర నిధులు విదిల్చడం కాకుండా ప్రత్యేకంగా సమగ్ర బడ్జెట్ కేటాయించాలి. ఎస్సీ, ఎస్టీలకు అత్యాచార నిరోధక చట్టం ఉన్నట్లుగానే, ముస్లిమ్ ల కోసం కూడా అత్యాచార నిరోధక చట్టం తీసుకురావాలి. సబ్ ప్లాన్ అమలు చేయాలి. మైనారిటీ కార్పొరేషన్ మైనారిటీ ఎడ్యుకేషన్ బోర్డు, ముస్లిమ్ పర్సనల్ లా ఉర్దూఅకాడమీ, వకో బోర్డుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.ఇప్పటికే అన్యాక్రాంతమైపోయిన వకో భూములు, ఇతరేతర ఆస్తుల్ని కబ్జా దారులనుండి తిరిగి రాబట్టాలి.లేని పక్షంలో, ఉన్న ఆస్తుల్ని రక్షించలేక పోయినందుకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ ముస్లిములకు నష్ట పరిహారం చెల్లించాలి .విద్య,ఉద్యోగ,ఉపాధి,ఆర్థిక,సామాజిక, రాజకీయ రంగాలన్నింటిలో ముస్లింలకు సముచితమైన,చట్టబద్ధమైన అవకాశాలు, ప్రాతినిధ్యం కల్పించాలి. దేశం పట్ల, దేశ ప్రజల పట్ల, అందులో భాగమైన మైనారిటీల పట్ల ఏమాత్రం బాధ్యత ఉన్నా కనీసం జస్టిస్ సచార్ సిఫారసుల నైనా తక్షణం అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.ముస్లిమ్‌సముదాయం కూడా ఎవరో వస్తారని,ఏదో చేస్తారని ఎదురుచూడకుండా రాజ్యాంగ ప్రసాదితమైన తమ హక్కుల సాధనకు రాజ్యాంగ బద్ధంగానే పోరాడాలి. పాలక పక్షాలు చురుగ్గా స్పందించేలా దేశంలోని ప్రజాస్వామ్య ప్రియులు, హక్కుల నేతలు,లౌకిక వాదులు, ప్రభుత్వాల పైఒత్తిడి తీసుకురావాలి. ప్రజాస్వామ్య శక్తులు,భావ సారూప్యత కలిగిన వ్యక్తులు,సంస్థలు,రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు,పౌరసమాజం సహకారంతో ముస్లిమ్‌నేతలు, సంఘాలు ఐక్య కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమాలకు పూనుకోవాలి.ఏది ఏమైనా జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగానైనా పాలక పక్షాలు సకారాత్మకంగా ఆలోచిస్తాయని ఆశిద్దాం.

-(నేడు 11నవంబర్ జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా...)

ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్
అధ్యక్షులు మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్
కరీంనగర్ జిల్లా



విభిన్న పంటల సాగుతో నెలకు రూ.50 వేల ఆదాయం



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట
నవంబర్ 10 : ఎకరం 20 గుంటల విస్తీర్ణంలో పది రకాలకు పైగా ఆకుకూరలు, కూరగాయలు సాగు చేస్తూ నెలకు రూ.50 వేల వరకు ఆదాయం పొందుతున్న ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి రైతు గుర్రాల సత్యారెడ్డి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని ఆయన వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించి అభినందించారు. తోటకూర, పాలకూర, చుక్కకూర, కొత్తిమీర, పుదీనా, ఉల్లిగడ్డలు, వంకాయ, సొరకాయ, పచ్చిమిర్చి, బీట్‌రూట్, కంది తదితర పంటలు సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కోతులు, ఇతర జంతువుల నుంచి పంటలను రక్షించేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నారు. వారంవారం పంట ఉత్పత్తులు చేతికి వస్తుండటంతో నిరంతర ఆదాయం పొందుతున్నట్లు రైతు కలెక్టర్‌కు వివరించారు. వరికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, ఆకుకూరల సాగు చేపట్టి ఆదాయం పెంచుకుంటున్న రైతును కలెక్టర్ అభినందించారు. ఇతర రైతులు కూడా ఈ విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్‌బాబు, తహసీల్దార్ దివ్య, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కేశవపట్నం ఎస్సైగా నంది నరేష్ రెడ్డి

-కరీంనగర్ టూ టౌన్ ఎస్సైగా కట్కూరి శేఖర్ రెడ్డి బదిలీ

(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజూరాబాద్)



కేశవపట్నం ఎస్సైగా నంది నరేష్ రెడ్డి నియమితులయ్యారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన కట్కూరి శేఖర్ రెడ్డి కరీంనగర్ టూ టౌన్ ఎస్సైగా బదిలీ అయ్యారు. నరేష్ రెడ్డి గతంలో చొప్పదండి గంగాధర రామడుగు తిమ్మాపూర్ పోలీస్టేషన్లో ఎస్సైగా పనిచేసినట్టు తెలుస్తోంది. కేశవపట్నంలో ఎస్సైగా పనిచేసిన శేఖర్ రెడ్డి స్థానికంగా మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు.ఎస్సైగా తనకు సహకరించిన పోలీసు సిబ్బందికి మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ నంది నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసు పాలనలో శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. కరీంనగర్ జిల్లా పై అలాగే శంకరపట్నం మండలం పై తనకు అవగాహన ఉందని గతంలో తాను కరీంనగర్ జిల్లాలోని పనిచేసానని తెలిపారు. ఉన్నతాధికారుల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన పెంచుతానని అలాగే డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతామని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ పై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తామని వివరించారు.

అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఎయిమ్స్‌బీనగర్‌కు ఆర్టీసీ బస్సులునడపాలి

-బి. వినోద్ కుమార్



చురకలు ప్రతినిధి కరీంనగర్
నవంబర్ 10 : తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సులభంగా అందుబాటులోకి రావాలంటే యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎయిమ్స్ బీబీనగర్‌కు సమగ్ర ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యాన్ని కల్పించాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బి. వినోద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను కోరారు.ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగి రెడ్డికి వినోద్ కుమార్ లేఖ రాశారు .తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఎయిమ్స్ బీబీనగర్‌కు నేరుగా బస్సు సర్వీసులను ప్రారంభించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.

ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

-ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య బృందం



చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, నవంబర్ 10 : మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంతో పాటు సిరిసిల్లలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాలకు నిధులు త్వరగా మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుల బృందం ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని విజయవాడలో కలిసింది.ఈ సందర్భంగా టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,సర్పంచ్ నర్సింలు,మీసం రాజం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.గతంలో ఎల్లారెడ్డిపేట శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణానికి సుమారు రూ.6కోట్లు, సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరు చేయనున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రకటించిన నిధులను త్వరితగతిన మంజూరు చేసి ఆలయ నిర్మాణ పనులు ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రమోషన్లు ఇచ్చిన ఘనత రఘునందన్ రావుదే



చురకలు విలేఖరి,హుజురాబాద్, నవంబర్, 10 : 10 సంవత్సరాల నుండి ఎవరు కూడా ఈ ఒక్కరికి ప్రమోషన్లు ఇవ్వలేదు ఎక్కడి ఫైలు అక్కడే ప్రక్కకు ఉండే అలాంటిది 10 సంవత్సరాల పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సమస్యలను ఒక్క సంవత్సరంలో పరిష్కరించిన ఘనత తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావుకె పేరు దక్కింది.గతంలో ఉన్న వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్లకు కలిసి తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ నాన్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులకు సంబంధించిన ఎన్నో రకాల సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్ళినప్పుడు ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. అనుకోకుండా ఒక్క సంవత్సరం క్రితం తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖకు రాష్ట్ర కమిషనర్ పదవి బాధ్యతలు చేపట్టిన ఎం ఎం రఘునందన్ రావు దృష్టికి తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఇప్పుడు తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ వ్యవస్థ స్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఇప్పుడు ఉన్న కమిషనర్ ఎం రఘునందన్ రావు దృష్టికి సీనియారిటీ గురించి బదిలీల గురించి ప్రమోషన్ల గురించి ఎన్ని రిప్రజెంటేషన్లు ఇచ్చిన కూడా వెంటనే ఆ సమస్యల పరిష్కారం కొరకు ఎంతో కృషి చేసిన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావుకు పేరు వచ్చింది.ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న కొన్ని వందలాది మందికి సీనియారిటీని సక్రమంగా చేసి వారి అందరికీ ప్రమోషన్లు ఇచ్చిన ఘనత ఎం రఘునందన్ రావు కె పేరు దక్కింది అని తెలంగాణ రాష్ట్ర కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు జూనియర్ అసిస్టెంట్ నుండి అడిషనల్ కమిషనర్ వరకు ప్రతి ఒక్కరికి వారి యొక్క సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇచ్చి వారిని వారి ఖాళీగా ఉన్న వారి యొక్క కార్యాలయానికి బదిలీ చేసినారు మరియు తెలంగాణ రాష్ట్రానికి భారతదేశంలో జిఎస్టి లో తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపుగా వచ్చినట్లు ఎంతో కృషి చేసి ప్రభుత్వానికి రావాల్సిన ఖజానాకు ఎంతో రెవెన్యూ తీసుకొని వచ్చిన ఘనత కూడా ఎం రఘునందన్ రావుకి పేరు వచ్చింది తెలంగాణ రాష్ట్రానికి భారతదేశంలో మొదటి స్థానానికి రెవెన్యూ తేవటంలో ఎంతో కృషి చేసిన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు ఎంతో కృషి చేస్తున్నారు ఇలాంటి వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖకు రావటం ఎంతో అదృష్టం ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఎంతో సంతోషంతో ఉన్నారు ప్రతి ఒక్కరు సమస్య ఉన్నట్టయితే వారు వెళ్లి కమిషనర్ ని కలిసి వారి యొక్క రిప్రజెంటేషన్ ఇచ్చిన ఆ సమస్య పరిష్కారం కొరకు ఎంతో చిరునవ్వుతో నవ్వుతూ మీ యొక్క సమస్య పరిష్కారం కొరకు నా వంతు నేను కృషి చేస్తాను అని హామీ ఇస్తారు . ఇంత మంచి వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు ఉండటం మాకు ఎంతో అదృష్టమని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.ఎంతో నీతి నిజాయితీతో పనిచేస్తూ ఒక వ్యక్తి దాదాపు ఎన్నో శాఖలకు పనులు చేస్తూ ఎంతో మంచి రాష్ట్రంలో పేరును సంపాదించుకున్న ఎం రఘునందన్ రావు కె వారి యొక్క రిటైర్మెంట్కు వయసును సర్వీస్ను పెంచాలని ఇలాంటి అధికారి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నట్టయితే ఎంతో బాగుంటుంది రాష్ట్ర ప్రభుత్వానికి కూడా రెవెన్యూ ఖజానా తేవడానికి కూడా ఎంతో కృషి చేస్తున్న ఇలాంటి కమిషనర్ ఎం రఘునందన్ రావు కె రిటైర్మెంట్ సర్వీసులు పెంచాలని లేక తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక శాఖకు ముఖ్య సలహాదారునిగా క్యాబినెట్ హోదా ఇచ్చి ఆయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ బట్టి విక్రమార్క చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు లాంటి వారు చొరవ తీసుకొని నీతి నిజాయితీతో పని చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ఎంతో మంచి పేరు గుర్తింపు తెచ్చుకున్న ఎం రఘునందన్ రావు గారికి ఆర్థిక శాఖ ముఖ్య సలహాదారునిగా నియమించినట్టయితే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ రావటంలో ఆయన ఎంతో కృషి చేస్తారు ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీగా ఎం రఘునందన్ రావు ఉంటూ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలలో ఒక రాష్ట్రంలో ఇలా రెవెన్యూ ప్రభుత్వ ఖజానాకు రావడానికి అవకాశం ఉందో అలాంటి ప్రాంతాలలో పర్యటించి అక్కడ వస్తున్న రెవిన్యూ తెలంగాణ రాష్ట్ర ఖజానాకు రావడానికి అలాంటి ప్రయత్నాలు చేస్తూ ప్రభుత్వ ఖజానాకు ఊహించని రెవిన్యూను తెలంగాణ రాష్ట్రంలోని ఖజానాకు తెచ్చిపెడుతున్న ఎం రఘునందన్ రావు లాంటి అధికారి రాష్ట్ర ప్రభుత్వం తమ వద్ద ఉంచుకున్నట్లయితే చాలా బాగుంటుంది చిన్న ఉదాహరణ గత పది సంవత్సరాల లో దీపావళి పండుగ సందర్భంగా టపాకాల దుకాణాలకు ఎవరు కూడా రెవెన్యూ తేవలేదు కానీ తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టినప్పుడు ఆ సమయంలో దీపావళి రావడంతోనే టపాకాలకు సంబంధించిన వారు కొనుగోలు చేసిన దానినిబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి టాక్స్ చెల్లించాలని ఆదేశాలు ఇచ్చారు అప్పుడు కొంత రెవెన్యూ రావడం జరిగింది ఈ సంవత్సరం మళ్లీ దీపావళి పండుగ సందర్భంగా ఊహించని విధముగా ఎవరు చెప్పలేనంత రెవెన్యూ ప్రభుత్వ ఖజానా తేవడానికి ఎంతో కృషి చేసిన కమిషనర్ ఎం రఘునందన్ రావు పేరు దక్కింది ఇలాంటి అధికారి రాష్ట్రంలో ఉంటే ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ రావడానికి ఎంతో కృషి చేస్తా కనుక ఇలాంటి అధికారిని తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య సలహాదారులు గా ఎం రఘునందన్ రావు రిటైర్మెంట్ కాకముందే నియమించినట్టయితే చాలా బాగుంటుంది రాష్ట్ర ప్రభుత్వానికి ఖజానాకు ఎంతో మెయిల్ అవుతుంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసుకోవడానికి కూడా వీలుంటుంది అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్య మంత్రి ఆర్థిక శాఖ బట్టి విక్రమార్క జోక్యం చేసుకొని వెంటనే రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు కె తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ సలహాదారులుగా రఘునందన్ రావు ను నియమించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం



-వివిధ విభాగాల పనితీరుపై అధికారులతో సమగ్ర సమీక్ష

చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 10 : స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని మంగళవారం పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి,వివిధ విభాగాలను పర్యవేక్షించే అధికారులు మరియు సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో భాగంగా ప్రధానంగా పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, ఉద్యోగ (జాబ్) ధ్రువీకరణ, పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా,నిర్దేశిత గడువు లోగా నిక్కచ్చిగా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి ధ్రువపత్రాలు జారీచేయాలని స్పష్టం చేశారు.అలాగే సోషల్ మీడియా విభాగం పనితీరు, ఫీల్డ్ అధికారుల కార్యాచరణపై సమీక్షించి, క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సమాచార సేకరణను వేగవంతం చేయాలని ఫీల్డ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కార్యాలయ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులపై సత్వరమే స్పందించాలని పలు కీలక సూచనలు జారీ చేశారు.ఈ తనిఖీ మరియు సమీక్షా సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ అనిల్, డి.ఎ.వో. విరాజ్ తో పాటు ఎస్సైలు,ఇతర పోలీసు అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జి పోస్టులతో ఇబ్బంది



-సాధారణ సర్వసభ సమావేశం సర్పంచుల ఆవేదన

చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 10 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో అలువాల శ్రీకాంత్ అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. సమావేశ ఎజెండాలో భాగంగా వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు, పశువైద్య సేవలపై చర్చకు వచ్చింది. మండలంలో ముగ్గురు పశు వైద్య శాఖ ఆదికారులు ఉండాల్సివుండగా ముగ్గురు వైద్యులు ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తుండటంతో పశుపోషకులకు ఇబ్బంది కలుగుతుందని అందుబాటులో వుండడం లేదని పలువురు సర్పంచ్ లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వేల సంఖ్యలో పశువులు ఉన్న వ్యాధుల బారిన పడుతున్న పశువులకు సకాలంలో వైద్యం అందక పశు పోషకులు ఆందోళన చెందుతున్నారని వైద్యుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని, ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి మండలంలో పశువైద్యుల కొరతను తీర్చి, పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్ డిఓ నరేష్, తహసీల్దార్ రాంచందర్, మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభించాలి

-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10 : జగిత్యాల పట్టణంలోని చింతకుంట, మోతె చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.పట్టణంలోని రెండు చెరువుల అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 2025 డిసెంబర్ లోనే రెండు చెరువులకు సంబంధించి టెండర్లు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించక పోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి ఆలస్యం లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ స్పందిస్తూ చింతకుంట చెరువు అభివృద్ధి పనులను రెండు రోజుల్లో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. చింతకుంట చెరువులోకి ఇస్లాంపూర్ ప్రాంతం నుంచి వచ్చే మురుగునీరు, ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థ జలాలు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు చెరువును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మోతె



చెరువు సుందరీకరణ కోసం దాదాపు రూ.3కోట్లనిధులు మంజూరయ్యాయని, ఇందులో 85 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 15 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయని వెల్లడించారు.చెరువుల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.